News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :259 | ఖమ్మం | ఆదివారం, నవంబర్ 3, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తొలుత స్థలాలున్న పేదలకు
# ఇందిరమ్మ ఇళ్లు

రెండో దశలో స్థలంతో పాటు గృహాల కేటాయింపు

15 నుంచి గ్రామసభలు.. జాబితాల ఖరారు

మార్చిలోగా రూ.7,740 కోట్లు ఇస్తాం

వచ్చే నాలుగేళ్లు రేవంత్‌రెడ్డే సీఎం

మీడియాతో ఇష్టాగోష్ఠిలో మంత్రి పొంగులేటి




రాష్ట్రంలో స్థలం ఉండి గృహాలు లేని పేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రెండో దశలో స్థలం కూడా లేని వారిని గుర్తించి స్థలం కేటాయింపుతో పాటు ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఆరో తేదీ నుంచి క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రారంభమవుతుందని, దీనికోసం ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. 15-20 తేదీల మధ్య గ్రామసభల ద్వారా అర్హులైన వారిని గుర్తించి జాబితాలు ఖరారు చేయనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని లబ్ధిదారులకు సమకూర్చుతామని మంత్రి పేర్కొన్నారు. స్థలాలు అందుబాటులో లేనిచోట్ల భూమి కొనుగోలు చేసి కేటాయిస్తామన్నారు.నిర్మాణాల కోసం మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా అధికారులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేది ఇందిరమ్మ ఇళ్లేనన్నారు. రానున్న నాలుగేళ్లూ రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటారని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం మీడియాతో పొంగులేటి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పేదరికమే ప్రామాణికం.

వివరాలు 2లో..



# మోదీజీ.. ఇదీ మా గ్యారంటీ

పగ్గాలు చేపట్టిన 2 రోజుల్లోనే 2 హామీలు అమలు చేశాం

11 నెలల వ్యవధిలోనే 50,000 కొలువులిచ్చాం

రైతుల ఖాతాలో రూ.18 వేల కోట్లు జమచేశాం

ఎక్స్ వేదికగా ప్రధానికి సీఎం రేవంత్ సమాధానం

తెలంగాణలో గతేడాది కాంగ్రెస్ పార్టీ పాలనాపగ్గాలు చేపట్టిన 2 రోజుల్లోనే 2 హామీల అమలు ప్రారంభించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హామీలను కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదంటూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన ప్రకటనలో తెలంగాణ గురించి పలు అవాస్తవాలు చెప్పారని విమర్శించారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి శనివారం 'ఎక్స్' వేదికగా ప్రధానికి సమాధానం ఇచ్చారు. "మా రాష్ట్రం, తెలంగాణ ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలో అనేక అపోహలు, అవాస్తవాలు ఉన్నాయి. దాదాపు దశాబ్దంపాటు సాగిన భారాస దుష్పరిపాలన తర్వాత 2023 డిసెంబరు 7న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజల్లో ఆనందం, ఆశలు వెల్లువెత్తాయి. వారికి మేం ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు మా నిబద్ధతకు నిదర్శనం. భారాస పాలనలో తెలంగాణలో ఏర్పడిన చీకటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉదయించే సూర్యుడిలా అంతం చేసింది. తెలంగాణ ఇప్పుడు ప్రకాశిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రెండు

వివరాలు 2లో..

## ఉగ్రవాదులను ప్రాణాలతో
# పట్టుకోండి..

ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలపై దుమారం



నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా వివాదంలో చిక్కుకున్నారు. ఉగ్ర వాదుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఉగ్రవాదులను అంతమొందించడానికి బదులుగా ప్రాణాలతో పట్టుకోవాలని ఆయన సూచించడం పెను దుమారం

వివరాలు 2లో..

## అధిక ఆదాయ పంటల
# సాగుపై ఫోకస్



వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న ప్రభుత్వ సంకల్పంలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. ఎంసీహెచ్‌ఆర్డీలో కొత్తగా నియమితులైన 144 మంది వ్యవసాయ అధికారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేసే ప్రధాన బాధ్యత అధికారులదే అని అన్నారు. రైతులను సంప్రదాయ వ్యవసాయం నుంచి మళ్లించి అధిక ఆదాయం వచ్చే పంటల సాగు వైపు మళ్లించాలని సూచించారు.

## మా దగ్గర 'బీఆర్ఎస్'
# జాతకాలు..

ఆ విషయాలు బయటపెట్టాలా... నేను నోరు విప్పితే బీఆర్ఎస్ వాళ్లు ఇబ్బంది పడతారు: అసదుద్దీన్ హెచ్చరిక



- మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ ప్రణాళికలు వేయలేదా అని నిలదీత
- తమ వల్లే జీహెచ్‌ఎంసీలో బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు వచ్చాయని వ్యాఖ్య
- ఎక్కువ సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ చెప్పారన్న అసద్
- ఇదే మాట తాను చెబితే రాద్ధాంతం చేస్తారని మండిపాటు

నాటి విషయాలన్నీ (బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు) నేను ఇప్పుడు బయట పెట్టాలా? తాను నోరు విప్పితే బీఆర్ఎస్ వాళ్లు ఇబ్బంది పడతారని మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హెచ్చరించారు. మూసీ ప్రక్షాళన కోసం అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ కూడా ప్రణాళికలు వేయలేదా? అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. మూసీపై బీఆర్ఎస్ ప్రణాళిక చేస్తే తాను వద్దని కూడా చెప్పానని వెల్లడించారు. ఆనాటి విషయాలు ఇప్పుడు బయటకు చెప్పమంటారా?

వివరాలు 2లో..

## నవంబర్ 5న రాష్ట్రానికి
# రాహుల్ గాంధీ

- కులగణనపై సలహాలు, సూచనలు తీసుకుంటం
- సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్
- పక్క పార్టీల గురించి మేం మాట్లాడం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్



దేశవ్యాప్తం గా కులగణ న జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5న బోయినపల్లిలోని మహాత్మా గాంధీ ఐడియాలాజీ సెంటర్‌లో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్‌ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## నగరాల్లో 100 గజాల్లోపు
# ఇళ్లకు ప్లాన్ అక్కర్లేదు



రాష్ట్రంలోని నగరాల్లో నిర్మించే 100 గజాల్లోపు గృహాలకు 'ప్లాన్ మంజూ రు' ప్రక్రియను మినహాయించేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. శనివారం ఆయన విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్‌తో కలిసి జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ

వివరాలు 2లో..

# బ్రాండ్ ఏపీ అమెరికా టూర్ గ్రాండ్ సక్సెస్!

జైత్రయాత్రలా సాగిన లోకేష్ పెట్టుబడుల యాత్ర!

పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపిన యువ కెరటం



రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ విధ్వంసక విధానాల కారణంగా దారితప్పిన పారిశ్రామిక రంగాన్ని గాడిన పెట్టేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి పెట్టుబడిదారుల్లో నూతనోత్సాహం నింపుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడానికి వారం రోజులపాటు యువనేత లోకేష్ చేపట్టిన అమెరికా టూరిర్ జైత్రయాత్రలా సాగింది. వారం రోజుల యాత్రలో మంత్రి లోకేష్ ఏ దిగ్గజ కంపెనీ వద్దకు వెళ్ళినా రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. లోకేష్ లో చంద్రబాబు గారి విజన్ ను చూసిన పారిశ్రామికవేత్తలు బ్రాండ్ ఏపి మళ్లీ పట్టాలు ఎక్కిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులపై లోకేష్ ప్రతిపాదనలను పరిశీలించి త్వరలో గుడ్ న్యూస్ చెబుతామని సంకేతాలిచ్చారు. గత అయిదేళ్లుగా కోడిగుడ్డు కథలతో కాలక్షేపం చేసిన పాలకులకు చూసిన జనం... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కొలువైన ప్రజాప్రభుత్వం పనితీరుతో బేరీజు వేసుకుంటూ మళ్లీ రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2025 జనవరిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యాన దావోస్ లో జరిగే పెట్టుబడుల సమావేశం నాటికి లోకేష్ చేసిన తొలి ప్రయత్నం సత్ఫలితాలనిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయిదేళ్ళ పాటు అరాచక పాలనలో శిథిలావస్థకు చేరిన పారిశ్రామిక రంగానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆశాకిరణంలా మారారు.

**మంత్రి లోకేష్ ఏం చేశారు?**

గతనెల 25వతేదీన అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్ వారంరోజులపాటు 100మందికి పైగా దిగ్గజ

వివరాలు 2లో..

# మోదీజీ.. ఇదీ మా గ్యారంటీ

- మొదటి పేజి తరువాయి
రోజుల్లోనే... ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీల అమలును ప్రారంభించింది. గత 11 నెలల్లో తెలంగాణ సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు చేశారు. ఈ ప్రయాణ ఛార్జీలకు చెల్లించాల్సిన రూ.3,433.36 కోట్లు వారికి ఆదా అయ్యాయి.

**22.22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ**

మా పాలనాకాలంలో మొదటి సంవత్సరం కూడా పూర్తికాకముందే రైతు రుణమాఫీ అమలు చేశాం. దీంతో 22.22 లక్షల మంది రైతులు ఇప్పుడు బ్యాంకులో బాకీ తీరిపోయి రాజులా జీవిస్తున్నారు. ఒక్కో రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ జరిగింది. 25 రోజుల వ్యవధిలో రూ.18 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా దేశంలోనే అతిపెద్ద రుణమాఫీని అమలు చేసి చూపించాం. ఇళ్లలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. భాజపా పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉండగా.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500కే లభిస్తుండటం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకూ 42,90,246 మంది రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకంతో లబ్ధి పొందారు.

**50,000 మందికి ఉద్యోగాలు..**

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్ సర్కారు అన్ని స్థాయుల ఉద్యోగాల భర్తీ పరీక్షలను క్రమంతప్పకుండా నిర్వహిస్తోంది. 11 నెలల కంటే తక్కువ సమయంలోనే 50,000 మంది అర్హులైన యువతకు కొలువులు ఇచ్చింది. ఈ రికార్డును భాజపా పాలిత రాష్ట్రాల్లో ఏదీ సాధించలేదు. సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు ఇచ్చే డైట్ ఛార్జీలను దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత 40 శాతం పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదికి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురైన, ధ్వంసమైన చెరువులు, ఇతర నీటి వనరులను రక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం చెరువు కూడా ఆక్రమణకు గురికాలేదు. ఫ్యూచర్ సిటీకి మాస్టర్‌ప్లాన్ ఖరారవుతోంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

# తొలుత స్థలాలున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

- మొదటి పేజి తరువాయి
ఇంటి యజమానురాలి పేరుపైనే మంజూరు చేస్తాం. బిల్లులను చెల్లిస్తాం. నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేసే ఆలోచన ఉంది. సిమెంటు, స్టీలు తదితరాలకు రాయితీ విషయమై ప్రభుత్వం యోచిస్తోంది. మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికీ 3,500 ఇళ్లు కేటాయించాలని సర్కారు నిర్ణయించింది. గృహజ్యోతి కింద అసంపూర్తిగా వదిలేసిన 680 ఇళ్లలో అర్హులకు సహకరిస్తాం. గతంలో ఇందిరమ్మ ఇళు పొందినవారికి ఈసారి కేటాయింపులు ఉండవు. కేటాయింపుల్లో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. ఇందిరమ్మ కమిటీలు ఇంటి లబ్ధిదారులను గుర్తిస్తాయి. వారు గుర్తించిన లబ్ధిదారులను తహసీల్దారు ధ్రువీకరిస్తారు. అర్హుల ఎంపికలో గ్రామసభల నిర్ణయమే అంతిమం. రాజకీయ జోక్యం ఉండదు. ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.28 వేల కోట్లతో 20 లక్షల ఇళ్లను నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ మార్చిలోపు రూ.7,740 కోట్లు కేటాయిస్తాం. ప్రభుత్వ నిధులు, కేంద్ర సాయం, రుణాల ద్వారా నిధుల సమీకరణ ఉంటుంది. ఇళ్లకు ఎలాంటి డిజైన్లు లేవు. గృహనిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల సాయం చేస్తుంది. కానీ 400 చదరపు అడుగుల విస్తీర్ణానికి తగ్గకుండా నిర్మాణం చేపట్టాలి. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితిని బట్టి మెరుగ్గా కట్టుకోవచ్చు. కేంద్రం సాయం పూర్తిస్థాయిలో ఆశిస్తున్నాం..: వచ్చే నాలుగేళ్లూ సీఎంగా రేవంత్‌రెడ్డే కొనసాగుతారు. రాష్ట్రంలో సీఎం మార్పు అనేది ఉండదు. కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుంది. ప్రతిపక్ష నాయకులు ఏదో మాట్లాడాలి కాబట్టి ఆరోపణలు చేస్తున్నారు. పలువురిపై చర్యలకు సంబంధించి పేలాల్సిన బాంబులు సమయానికి తగ్గట్లు తప్పకుండా పేలతాయి. ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం కోరుతున్నాం. గత ప్రభుత్వం తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రాన్ని వారు సాయం కోరలేదు. ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటాం. నిధులు ఇచ్చాక వారి ఫొటో పెట్టుకుంటామంటే అలానే చేయవచ్చు. కార్యక్రమం ప్రారంభానికి దిల్లీ వెళ్లి సంబంధిత మంత్రులతో పాటు రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలను ఆహ్వానిస్తాం' అని పేర్కొన్నారు.

నాలుగు దశల్లో బిల్లు మంజూరు చేస్తాం. పునాది పూర్తికాగానే రూ.లక్ష, గోడలు నిర్మించాక రూ.1.25 లక్షలు, స్లాబ్ సమయంలో రూ.1.75 లక్షలు, నిర్మాణం పూర్తయిన తరువాత మరో లక్ష రూపాయలు అందజేస్తాం.

# బ్రాండ్ ఏపీ అమెరికా టూర్ గ్రాండ్ సక్సెస్!

- మొదటి పేజి తరువాయి
కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. విజనరీ లీడర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వాన రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక అమలుచేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. వారంరోజులు అవిశ్రాంతంగా సాగించిన సుడిగాలి పర్యటనలో ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీలుగా పేరొందిన మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, ఎన్ విడియా, యాపిల్, గూగుల్ క్లౌడ్, పెరోట్ గ్రూప్, రేవేచర్, సేల్స్ ఫోర్స్, ఫాల్కన్ ఎక్స్, ఈక్వెనెక్స్, జడ్ స్కాలర్ తదితర కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. గత నెల 29వతేదీన లాస్ వేగాస్ లో 23దేశాల నుంచి 2300 చిన్న, మధ్యతరహా పారిశ్రామికవేత్తలు హాజరైన ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్ కు విశిష్టఅతిథిగా హాజరై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరించారు. యుఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇండియాస్పోరా ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఇదే మంచి తరుణమంటూ చైతన్యాన్ని నింపారు. స్టాన్ ఫోర్డ్ వర్సిటీలో చదవడంతోపాటు ప్రపంచబ్యాంకులో పనిచేసిన అనుభవంతో ఎపిలో పారిశ్రామికాభివృద్ధికి తాము చేపడుతున్న నిర్మాణాత్మక చర్యలు, డిజిటల్ గవర్నెన్స్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను ఆయా కంపెనీల అధినేతలకు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ పై గత అయిదేళ్లుగా నెలకొన్న దురభిప్రాయాన్ని తొలగించి, పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించడంలో మంత్రి లోకేష్ కృతకృత్యులయ్యారు.



**గత 5 ఏళ్లలో ఏం జరిగింది?**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల పాలనలో విధ్వంసమే ఎజెండాగా సాగింది. పరిశ్రమలకు ప్రోత్సాహకాల స్థానంలో కమీషన్ల కోసం వేధించారు. వైసిపి ప్రభుత్వ అరాచకాన్ని భరించలేక 2014-19 నడుమ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు రేయింబవళ్లు శ్రమించి రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. కియా ఉన్నతాధికారిని ఎంపి గోరంట్ల మాధవ్ బహిరంగంగానే బెదిరించిన ఘటనను యావత్ ప్రపంచం చూసింది. దీంతో రూ.2వేల కోట్ల విలువైన కియా అనుబంధ సంస్థలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అనంతపురం జిల్లాలో జాకీ పరిశ్రమ నాటి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశరెడ్డి కమిషన్ల కోసం బెదిరింపులతో పరారైంది. చంద్రబాబు గారు కష్టపడి ఒప్పించిన లులూ సంస్థ వైసిపి పాలకుల అరాచకానికి భయపడి వెళ్లిపోయింది. (చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇటీవలే ఈ సంస్థ మళ్లీ విశాఖకు రావడానికి ముందుకు వచ్చింది.) రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్షమందికి ఉపాధి కల్పించే అమర్ రాజా బ్యాటరీస్ ను రాజకీయ కక్షతో వేధించడంతో, ఆ సంస్థ లిథియమ్ బ్యాటరీ యూనిట్ ను తెలంగాణాలో ఏర్పాటుచేసుకున్నారు. రేణిగుంటలో రిలయన్స్ (రూ.15వేలకోట్లు), విశాఖలో అదానీ డాటా సెంటర్ (రూ.70వేలకోట్లు), బిఆర్ షెట్టి సంస్థలు (రూ.12వేలకోట్లు), ఒంగోలులో ఎపి పేపర్ మిల్స్ (రూ.24వేల కోట్లు) ఏర్పాటుకు కంపెనీలతో చంద్రబాబు ఒప్పందాలు చేసుకుంటే, వైసిపి పాలనలో అవన్నీ వెళ్లిపోయాయి. అయిదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. గత అయిదేళ్ల చీకటిపాలనలో పరిశ్రమదారుల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించి భరోసా కల్పించడం ద్వారా తిరిగి రాష్ట్రానికి రప్పించే గురుతర బాధ్యతను మంత్రి నారా లోకేష్ తలకెత్తుకున్నారు.

**బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ఆపరేషన్**

వాస్తవానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా ఈ ఏడాది జూన్ 24వతేదీన బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేష్ అప్పటినుంచే ఆపరేషన్ ప్రారంభించారు. జగన్ రివర్స్ పాలనలో అయిదేళ్లపాటు రాష్ట్రంవైపు చూడటానికి కూడా భయపడిన పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపేందుకు పలుదఫాలుగా కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులతో చర్చించారు. వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఏపీఈడీబీ (ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు) సీఈవో, సీఐఐ ప్రతినిధులు సభ్యులుగా ఏర్పాటైన ఇండస్ట్రీస్ కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. విశాఖలో రెండుసార్లు ఎపి ఐటి అసోయేషన్ ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. మంత్రి లోకేష్ చేపట్టిన చర్యలతో పారిశ్రామికవేత్తలకు నమ్మకం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసేందుకు అమరావతికి వచ్చిన టాటా గ్రూపు చైర్మన్ చంద్రశేఖరన్ తో కేవలం 90 నిమిషాలు భేటీ అయి విశాఖకు టిసిఎస్ రావడానికి ఒప్పించారు. దీనిద్వారా 10వేలమంది ఐటినిపుణులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించి, త్వరలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు టిసిఎస్ ఏర్పాట్లు చేసుకుంటోంది. రాష్ట్రంలో ఫాక్స్ కాన్ సిటీని ఏర్పాటుచేసేందుకు ఆ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో విజయవాడకు వచ్చిన హెచ్ సిఎల్ సంస్థ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ అయ్యాక, మరో 15వే ఉద్యోగాలు కల్పించేలా సంస్థను విస్తరించేందుకు ఆ సంస్థ సిద్ధమైంది. బ్రాండ్ ఎపి కోసం కేవలం 4నెలల వ్యవధిలో లోకేష్ చేసిన మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నాలతో పెట్టుబడిదారుల్లో జోష్ నెలకొంది.

## ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకోండి..

- మొదటి పేజి తరువాయి
రేపింది. ఉగ్రవా దులను ప్రాణాలతో పట్టుకుంటే బుద్గామ్‌లో జరిగిన కాల్పుల వెనుక ఉన్న మాస్టర్ మైండ్‌ను కనిపెట్టొచ్చని ఆయన సూచించారు. జమ్మూ కశ్మీర్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగా ఈ ఉగ్ర కాల్పులు జరిగాయేమోనని అనుమానంగా ఉందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వలస కార్మికులపై జరిగిన ఈ కాల్పుల ఘటనపై విచారణ జరపాలని, టెర్రరిస్టులను ప్రాణాలతో పట్టుకుంటే ఈ ఉగ్రదాడుల వెనుక ఎవరున్నారో విచారణ జరిపి తెలుసుకోవచ్చని ఆయన చెప్పుకొచ్చారు. ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఏదైనా ఏజెన్సీ ఈ కుయుక్తులకు పాల్పడుతుందేమోననే కోణంలో తామూ విచారణ చేస్తామని ఫరూక్ అబ్దుల్లా తెలిపారు. జమ్ము కశ్మీర్ లోని బుద్గామ్ జిల్లాలో యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులు ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన సంగతి తెలిసిందే. కశ్మీర్ వ్యాలీలో అమాయకులైన వలస కార్మికులపై గత రెండు వారాల్లో నాలుగు సార్లు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. జమ్మూకాశ్మీర్‌లోని గందర్ బాల్ జిల్లా గగాంగిర్ వద్ద టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు చనిపోయిన ఘటన ఉగ్రమూకల దుశ్చర్యకు అద్దం పట్టింది. మృతుల్లో ఒక డాక్టర్, ఐదుగురు వలస కార్మికులు ఉన్నారు. గుండ్ ప్రాంతంలో సొరంగాన్ని నిర్మించే పనిలో కార్మికులు ఉండగా టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. ఈ అటాక్‌లో ఇద్దరు స్పాట్‌లోనే చనిపోగా, మరో ఐదుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

## నవంబర్ 5న రాష్ట్రానికి రాహుల్ గాంధీ

- మొదటి పేజి తరువాయి
కులగణన ప్రక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటారని చెప్పారు. గాంధీ భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో మహేశ్‌కుమార్‌గౌడ్‌మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రస్తావన ఎందుకు వస్తుంది? తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా మేం ప్రజా పాలన అందిస్తున్నం. బీజేపీలో మహేశ్వర్ రెడ్డికి గౌరవం లేదు. ఆయనకు అక్కడ కనీసం సీటు కూడా లేదు. కిషన్ రెడ్డికి, మహేశ్వర్ రెడ్డికి పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుందని అంటారు. పక్క పార్టీల గురించి మేం మాట్లాడం. కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామ్యం.. స్వేచ్ఛ వేరే పార్టీలో ఉండదు. ప్రధాని మోదీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు.. ఉద్యోగాలు ఏవి..? సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్. పీసీసీ తరుపున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన. కేసీఆర్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు..?' అని ప్రశ్నించారు.

## తెలంగాణలో 6 నుంచి ఒంటిపూట బడులు..

తెలంగాణలో ఈ నెల 6వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే పనిచేయనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ఆయా స్కూళ్ల టీచర్లు మూడు వారాలపాటు కుల గణనలో పాల్గొంటారని, కాబట్టి ప్రాథమిక పాఠశాలలు మధ్యాహ్నం వరకే పనిచేస్తాయని పేర్కొంది. పాఠశాలలు ఒంటి గంట వరకే పనిచేసినా షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాల్సిందేనని ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 3,414 మంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సేవలను కుల గణనకు వినియోగించుకుంటున్నట్టు ప్రభుత్వ పేర్కొంది. అలాగే, 6,256 మంది ఎమ్మార్సీ సిబ్బంది, టైపిస్ట్ రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ క్యాడెర్‌లో ప్రభుత్వ, ఎంపీపీ, జడ్‌పీపీ, ఎయిడెడ్ స్కూళ్ల నుంచి దాదాపు 2 వేల మంది మినిస్టీరియల్ సిబ్బందిని సర్వేకు వినియోగించుకుంటున్నట్టు వివరించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి 50 వేల మంది ఉద్యోగులు, అకౌంటెంట్, ఏఎన్ఎం, పీఈటీ వంటి కేసీబీవీ, యూఆర్ఎస్ నుంచి బోధనేతర సిబ్బంది సహా ఇంటింటి సర్వేలో పాల్గొంటారని వివరించింది. ప్రణాళిక విభాగం ఆదేశాలకు అనుగుణంగా ఎస్జీటీ, పీఎస్‌హెచ్‌ఎంలు సెలవు దినాల్లో రోజంతా ఎన్యుమరేటర్ విధుల్లో పాల్గొనాలని ఆదేశించింది. అయితే, అప్పర్ ప్రైమరీ, హైస్కూళ్లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్జీటీలను ఎన్యుమరేటర్ విధులకు దూరంగా ఉంచింది. దీంతో హైస్కూళ్లు మాత్రం యథావిధిగా నడుస్తాయి.

## నగరాల్లో 100 గజాల్లోపు ఇళ్లకు ప్లాన్ అక్కర్లేదు

- మొదటి పేజి తరువాయి
అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... భవన నిర్మాణ అనుమతుల విధానాలు పరిశీలించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. 300 గజాల్లోపు గృహాలకు సులభతరంగా ప్లాన్ వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. పెండింగ్ దస్త్రాల వివరాలను డీటీసీపీ (డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీప్లానింగ్) వెబ్‌సైటలో నమోదు చేయిస్తున్నామని తెలిపారు. టీడీఆర్‌ల వివరాలు, ఇతర అంశాలు ఆన్‌లైన్‌లో ఉంచుతున్నట్లు చెప్పారు. అనంతరం వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టుల పురోగతిపై ఆరా తీసి, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మాస్టర్‌ప్లాన్ రహదారుల రూపకల్పన, నిధుల సమీకరణ, మెట్రోరైలు డీపీఆర్, టిడ్కో గృహాల పురోగతి వంటి అంశాలపై చర్చించారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

## మా దగ్గర 'బీఆర్ఎస్' జాతకాలు..

- మొదటి పేజి తరువాయి
అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. నేను నోరు విప్పితే ఇబ్బంది పడేది బీఆర్ఎస్ నాయకులే అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని ఇళ్లను కూల్చకుండా ప్రక్షాళన చేస్తే తామూ స్వాగతిస్తామ న్నారు. బీఆర్ఎస్ విధానాలు స్థిరంగా ఉండాలని హితవు పలికారు. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్ పార్టీకి ఎక్కువ సీట్లు రావడానికి తామే కారణమని అసదుద్దీన్ వ్యాఖ్యానించారు. మజ్లిస్ మద్దతు కారణంగానే ఆ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయన్నారు. ఎన్నికల సమయంలో కేవలం 24 మందిని మార్చి ఉంటే బీఆర్ఎస్ గెలిచి ఉండేదని జోస్యం చెప్పారు. కానీ అప్పుడు బీఆర్ఎస్ వాళ్లకు అహంకారం ఉందని విమర్శించారు.

**చంద్రబాబు, స్టాలిన్ అదే చెప్పారు**

ఎక్కువ మంది సంతానం ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ చెబుతున్నారని అసదుద్దీన్ పేర్కొన్నారు. కానీ అదే విషయాన్ని తాను చెబితే మాత్రం రాద్ధాంతం చేసేవారన్నారు. దక్షిణ భారతదేశంలో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారని అభిప్రాయపడ్డారు.

జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ, లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గుతుందన్నారు. బాగా పని చేస్తున్న రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభమని మండిపడ్డారు.

## మణుగూరు పగిదేర్ లో తండ్రిని చంపిన కుమారుడు



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 2,** మణుగూరు పగిదేరు ఎస్టి కాలనీకి చెందిన కుంజ భీమయ్య (59)ను తన కొడుకు కుంజా రాములు మద్యం మత్తులో కర్రతో తలపై కొట్టగా బలమైన గాయం అవ్వడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా శనివారం రాత్రి మృతి చెందాడు. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహం తరలింపు. ఈ సంఘటనపై మణుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## గిరిజన మహిళపై అత్యాచారయత్నం చేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడి బహిష్కరణ



**వేములపల్లి సికె న్యూస్ అక్టోబర్ 2:** వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఇటీవల కాలంలో గిరిజన మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంట కృష్ణయ్య యాదవ్ అనే వ్యక్తిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పార్టీ నుంచి బహిష్కరించినట్టు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడినా కానీ సహించబోమని ఎంతటి వారైనా తప్పు చేస్తే తక్షణం శాశ్వతంగా పార్టీ నుండి బహిష్కరిస్తామని ఆయన విలేకరుల సమావేశంలో అన్నారు

## వృద్ధులకు ఆశ్రయం కల్పించడం అభినందనీయం.

- ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమాన్ని సందర్శించిన
- బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 02,** కుటుంబ సభ్యుల ఆదరణకు దూరమై ఏకాకులుగా మిగిలిన వృద్ధులను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి సామాజిక సేవకు నిండైన నిర్వచనం ఇస్తున్న అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ షహనాజ్, మెహరాజ్ దంపతుల సామాజిక సేవా దృక్పథం స్ఫూర్తిదాయకమని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ (హైదరాబాద్) ప్రశంసించారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఆట వృద్ధాశ్రమానికి వితరణ అందజేసి తమ ఔదార్యం చాటుకుంటున్న పేరు చెప్పటానికి ఇష్టపడని ఒక సింగరేణి అధికారిణి అందజేస్తున్న క్వింటా బియ్యం నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీ పెంచిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో వారు సంతోషంగా జీవించేలా చూసుకోవలసిన బాధ్యత తమ సంతాన పై ఉంటుందని ఆర్థిక ఇబ్బందులతో కొంతమంది అన్నీ ఉన్న బాధ్యత రాహిత్యంతో కొంతమంది ఇతర కారణాలతో మరి కొంతమంది తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని అలాంటివారిని చేరదీసి వ్యయ ప్రయాసల కోర్చి ఆశ్రయం కల్పించడం అభినందనీ యమన్నారు. వృద్ధాశ్రమం నిర్వహణకు అన్ని విధాలుగా సహకరిస్తున్న మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగులను ఆయన అభినందనలు తెలిపారు. అమ్మ నాన్నల గొప్పతనాన్ని చాటి చెప్పే చక్కటి పాటలతో ఆయన వృద్ధులను ఎంతగానో అలరించారు.షహనాజ్ మహారాజ్ దంపతుల పెళ్లిరోజు కూడా కావడంతో వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. తొలిసారి వృద్ధాశ్రమం సందర్శించిన సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వాహకులు వృద్ధులు రాధాకృష్ణ గారిని, మణుగూరు బాల వెలుగు పాఠశాల నిర్వాహకులు బి జగన్ మోహన్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, బి జగన్మోహన్ రెడ్డి, అంగోత్ మంగీలాల్, ఎస్ డి హుమాయూన్ వృద్ధులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పొట్లపల్లి గ్రామ పంచాయితీ. గడ్డిగూడెం గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ వారు 10 లక్షల అంచనా వ్యాయం తో నిర్మించిన మినీ అంగన్వాడి నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు... అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల ని సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని, ఏ సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తేవాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమం లో అమరుల త్యాగం స్పూర్తిదాయకం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరులను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు లో భాగంగా ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అమరుడు బోర్ర వీరస్వామి స్థూపం వద్ద మరియు సత్య నారాయణపురం లోని అమరుడు సాదినేని లక్ష్మయ్య స్తూపం వద్ద ఎర్రజెండా ఎగరవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.

ఇల్లందు పట్టణ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు బి ఎన్ కాంతారావు జెండాలు ఎగుర వేయగా జిల్లా నాయకుడు బాణోత్ రాంసింగ్ మాట్లాడారు.

మనిషిని వేరొక మనిషి దోచుకునే దోపిడి వ్యవస్థ మారాలని, అంతరాలు లేని వ్యవస్థ ఏర్పడాలని, సమ సమాజం రావాలని కోరుతూ తమ ప్రాణాలను ఎందరో వీరులు తుణ ప్రాయంగా అర్పించారు. భారత ప్రజల విముక్తి మార్గమైన విప్లవోద్యమన్ని అణిచివేసేందుకు దోపిడి వర్గాలు కుట్రలు పన్నుతు విప్లవకారుల ను బూటకపు ఎదురు కాల్పుల పేరుతో హత్య చేసారు. చేస్తున్నారు. రాజ్యహింసే కాకుండా విప్లవకారుల ముసుగు కప్పుకున్న మాఫియాల చేతిలో కొందరు అమరులవ్వగా, అనారోగ్యంతో కొందరు అమరులయ్యారు. వారందరికీ విప్లవ జోహార్లు అర్పించారు.

ప్రజాస్వామ్య ముసుగులో పార్లమెంటరీ వ్యవస్థ రూపేనా పెట్టుబడిదారులు, భూస్వాములు ఈ దేశ పాలకవర్గాలను నడిపిస్తున్నారు. వారి ఏజెంట్లుగా మారిన పాలకవర్గాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి విప్లవోద్యమన్ని నిర్మూలించడమే తమ లక్ష్యంగా ఎన్నుకున్నారు. బ్రాహ్మణ హిందుత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ చట్ట సవరణల పేరుతో ఈ దేశ అటవీ సంపదను బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పేందుకు, అదేవిధంగా కార్మికులను బానిసలుగా మారుస్తూ కార్మిక చట్టాల సవరణ చేస్తూ అటు ఆదివాసి, గిరిజన, దేశ రైతాంగ, కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ప్రశ్నించే గొంతులను నొక్కుతూ తమ నియంతృత్వ పాలను కొనసాగిస్తున్నాడు. నరేంద్ర మోడీ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడుతూ ప్రతిఘటన పోరాటాలను తీవ్రతరం చేస్తూ విప్లవోద్యమన్ని పురోగమింప చేయడమే వీరులకు నివాళులు అని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ, జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్, పి వై ఎల్ నాయకులు ఆర్ సతీష్, బి శివ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** కొత్తగూడెం నెహ్రూ నగర్ లో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల వసతి గృహంలో సౌకర్యాలు సమస్యలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం విద్యార్థులకు దించాల్సిన ఆహారం, విద్యా సామాగ్రి ఇతర సౌకర్యాల గురించి అక్కడ విద్యార్థుల ను అడిగి తెలుసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కళాశాల ప్రిన్సిపల్ అనురాధను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిల కు కావలసిన మెరుగైన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే న్యాక్ (ఎన్ ఎ ఏ సీ) అక్రిడేషన్ కోసం మరియు విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగా నిర్మించు కోవాలి అని విద్యార్థులకు మరియు సిబ్బంది కు తగు సూచనలు చేశారు. విద్యార్థినులు ఏవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తూముకుంట అంక్ష రెడ్డిని కలిసిన జిన్నారం గుమ్మడిదల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు



**సి కెన్ న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం**/సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండలం కాంగ్రెస్ నాయకులు సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కంటెస్టెంట్ తూముకుంట అంక్ష రెడ్డి నీ గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ముక్కల రామచందర్ గుప్తా జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు జింక గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా చర్మానించడం జరిగింది,

అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకురాలుగా పోటీల్లో ఉన్నందుకుగాను పలు విషయాల పైన చర్చించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా గెలుపొందిన వెంటనే యువజన కార్యక్రమాలు యువజన సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కార దిశగా కార్యక్రమాలను కొనసాగించుటకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నానని ఈ సందర్భంగా ఆంక్ష రెడ్డి తెలియజేయడం జరిగింది,

జిన్నారం మండలం గుమ్మడిదల మండలం యువజన నాయకులు ముక్క రామచంద్ర గుప్తా, జింక గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అంచలంచలుగా అభివృద్ధి పరచుటకు నిరంతర కృషి చేయాలని యువజన విభాగాన్ని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ముందు స్థాయిలో ఉంచాలని రాష్ట్రంలో సామాజిక కార్యక్రమాలతో పాటు యువజన కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకు పోవడం కోసం మా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ గొప్ప విజయాన్ని సాధిస్తామని ఈ సందర్భంగా ఇరువురు అంశ రెడ్డి సమక్షంలో తెలియడం జరిగింది,

రాష్ట్రంలో వివిధ జిల్లాల వారీగా యువజన విభాగం బలోపేతానికి విస్తృతస్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది.

## విప్లవోద్యమంలో అమరుల త్యాగం స్ఫూర్తిదాయకం

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 02,** నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరులను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అమరుడు బోర్ర వీరస్వామి స్థూపం వద్ద మరియు సత్యనారాయణపురం లోని అమరుడు సాదినేని లక్ష్మయ్య స్తూపం వద్ద ఎర్రజెండా ఎగరవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.

ఇల్లందు పట్టణ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు బి ఎన్ కాంతారావు జెండాలు ఎగురవేయగా జిల్లా నాయకుడు బాణోత్ రాంసింగ్ మాట్లాడారు. మనిషిని వేరొక మనిషి దోచుకునే దోపిడి వ్యవస్థ మారాలని, అంతరాలు లేని వ్యవస్థ ఏర్పడాలని, సమ సమాజం రావాలని కోరుతూ తమ ప్రాణాలను ఎందరో వీరులు తుణప్రాయంగా




అర్పించారు. భారత ప్రజల విముక్తి మార్గమైన విప్లవోద్యమన్ని అణిచివేసేందుకు దోపిడి వర్గాలు కుట్రలు పన్నుతు విప్లవకారులను బూటకపు ఎదురు కాల్పుల పేరుతో హత్య చేసారు. చేస్తున్నారు. రాజ్యహింసే కాకుండా విప్లవకారుల ముసుగు కప్పుకున్న మాఫియాల చేతిలో కొందరు అమరులవ్వగా, అనారోగ్యంతో కొందరు అమరులయ్యారు. వారందరికీ విప్లవ జోహార్లు అర్పించారు..ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ, జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్, పి వై ఎల్ నాయకులు ఆర్ సతీష్, బి శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** కొత్తగూడెం కోల్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ లో అట్టహాసంగా ప్రారంభమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం. ఏఐసీసీ ఆదేశానుసారం టీపీసీసీ సూచన మేరకు, ఆర్థిక,విద్యా ఉపాధి రాజకీయ మరియు కులగణన సర్వేపై అవగాహన మరియు జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశమున కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే, జారే ఆదినారాయణ హాజరవుగా, వారిత పాటు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , మాజీ జెడ్పి చైర్ పర్సన్ కంచర్ల చంద్ర శేఖర్లు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నుంచి విచ్చేసిన ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## నేడే విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

- విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించు కోవాలి
- డి ఈ వెంకట కిష్టయ్య



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 02:** హుజుర్నగర్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యుత్ డి ఈ ఎన్ వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నేడు ఉదయం 9 గం నుండి 12.30 గం వరకు ఏర్పాటు చేయడం జరిగింది. కావున హుజుర్నగర్ డివిజన్ పరిదిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు పుర ప్రముఖులు తమ యొక్క విద్యుత్ సమస్యలు అధికారుల దృష్టికి లిఖిత పూర్వకంగా తీసుకువచ్చి,ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని సమస్యలను పరిష్కరించుకోగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎన్ వెంకట కిష్టయ్య తెలిపారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి.

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.
- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి.
- రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు.
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని డా బి ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారుల తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, సిపిఓ సంజీవరావు, పౌర సరఫరాల అధికారి త్రినాధ్ బాబు , డిఎం నరేందర్, డీసీవో ఖుర్షిద్ , తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ చాలా ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న సమస్య రాకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ఇస్తున్న ట్లు తెలిపారు.

జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను విడి విడిగా భద్రపరచాలని అన్నారు.

తాలు పేరుతో కోతలు పెట్టొద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని అన్నారు. రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని దాని వల్ల కొనుగోలు ప్రక్రియ సులభం అవుతుందని మంత్రి సూచించారు.

జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్ల తో సమావేశాలు నిర్వహించాలని, జీఓ పై చర్చించాలని అవగాహన, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.

రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లు సన్నద్ధం చేయాలని తెలిపారు.

ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా సరిహద్దు వద్ద పటిష్ఠ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వరి ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాలో రెండు రోజుల్లో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాఫీలు కొనుగోలు కేంద్రా ల్లోనే అందజేస్తే రెండు రోజుల్లోనే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.

## ముస్సిపల్ కమిషనర్ ను కలసిన టియుసిఐ ప్రతినిధి బృందం


షేక్ యాకుబ్ షావలి తెలంగాణ ప్రగతిశీల ముస్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 02,** ఇల్లందు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) అనుబంధ సంస్థ, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన శ్రీకాంత్ నీ మర్యాద పూర్వకంగా శనివారం కలవడం జరిగింది. శాలవా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇల్లందు బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు నాయిని కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ కుమార్ పాల్గొన్నారు

## మూసీ నదిలో ప్రమాదవశాత్తు పడి చనిపోయిన పిల్లల కుటుంబాలను పరామర్శించి .

- ఆర్థిక సహాయం చేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి .



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 2.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఇటీవల మూసి లో గల్లంతై మరణించిన చిన్నారుల కుటుంబాలను పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు
దీపావళి రోజున చేపలవేట కు వెల్లి వలిగొండ మూసీ లో గల్లంతై మరణించిన ఇద్దరు చిన్నారుల కుటుంభాలను పరామర్శించి దైర్యం చెప్పిన కుంభం
మృతి చెందిన చిన్నారుల కుటుంభాలకు యభై వేల రుపాయల ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు

## పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో స్వాముల కు అన్నదానం ప్రారంభం.

ప్రారంభించిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీ సీ ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** తెలంగాణా రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయంగా కీర్తించబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం ప్రారంభించారు. శనివారం దేవాలయం లో జరిగిన కార్యక్రమంలో డీ సీ ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, కమిటీ సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం 2025 సంవత్సరము జనవరి 1 వ తేదీ వరకు జరుపుతారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంపలి సత్య నారాయణ, బందెల శ్రీనివాస్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు, మేడిద సంతోష్ గౌడ్, కాల్వ భాస్కర్ రావు, బండి లక్ష్మణ్, శంకర్ మని, బీ వి ఆర్ , వేమారెడ్డి, బి ఎస్ చారి, ఎన్ పి చారి, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి సమావేశానికి బయలుదేరిన మండల కాంగ్రెస్ నాయకులు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 02:** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ యందు సాయంత్రం నాలుగు గంటలకు జరుగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డి సి సి సమావేశనికి మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజు నాయక్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుక్కల నాగరాజు మఠంపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటి పులి శ్రీనివాస్ మఠంపల్లి మండల ఉపాధ్యక్షులు మేడి సామ్యూల్ మఠంపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి జోజి యాతవాకిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం వీరయ్య కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాఖం నరసింహారావు అమరవరపు ప్రవీణ్ పాతకోటి ప్రభాకర్ తదితరులు బయలుదేరారు

## మెస్ ఛార్జీల పెంపు వెనుక త్యాగాల ఎస్ఎఫ్ఐ.



-బి. వీరభద్రం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** తెలంగాణ రాష్ట్రంలో గత మెస్ ఛార్జీల కు అదనంగా 40 శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంపును భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) స్వాగతిస్తుందని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం అన్నారు. కానీ ఈ పెంపు పెరిగిన నిత్యవసరాల ధరలకు అనుగుణంగా లేదనీ, ప్రస్తుత చార్జీల కు 3 రెట్లు అదనంగా పెంచితేనే ప్రస్తుత ధరల రీత్యా నాణ్యమైన భోజనం అందించగలమనీ, 23 మే 2017 అనంతరం 31 అక్టోబర్ 2024 న ప్రభుత్వం మెస్ ఛార్జీలు 40 పెంచుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం జీ.ఓ నెం-9 విడుదల చేసిందనీ, 3 నుండి 7వ తరగతి విద్యార్థులకు గతంలో రూ.950 మెస్ ఛార్జీలు చెల్లిస్తుండగా, ఇప్పుడు రూ. 1330 కి పెంచారనీ, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు గతంలో రూ. 1100 చెల్లిస్తుండగా, ఇప్పుడు రూ.1540 కి పెంచారనీ, ఇంటర్ నుండి పీజీ విద్యార్థులకు గతంలో రూ. 1500 చెల్లిస్తుండగా, ప్రస్తుతం రూ. 2100 పెంచాలన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు సుమారు 3.12 రెట్లు పెంపు హర్షణీయమన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా వసతి గృహాలు జిల్లాలో ఉన్నాయనీ, ప్రభుత్వ మెస్ ఛార్జీల పెంపుతో ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కె జి బి విలు, జనరల్ పోస్ట్ మెట్రిక్,ప్రీ మెట్రిక్ వసతి గృహాల విద్యార్థులకు లబ్ధి చేకూర తుందన్నారు. జిల్లాలో సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల కు నాణ్యమైన భోజనం, వసతి కల్పించాలని, వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం కమిటీ పిలుపు నందుకొని జిల్లాలోని ప్రతీ మండలం లో సంక్షేమ వసతి గృహాల అధికారాల కార్యాలయాల ఎదుట, ఐటీడీఏ ల ఎదుట, కలెక్టరేట్ ల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు, ముట్టడీలు నిర్వహించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వేలాదిమంది తో ప్రగతి భవన్ ముట్టడించామనీ, కలెక్టరేట్స్, రాజధానిలో ప్రగతి భవన్ ముట్టడి సందర్భంగా అనేక మంది ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై లాఠీచార్జి చేసారనీ, పోలీసులు కర్కశంగా విద్యార్థుల గొంతు నులిమారనీ, ఈడ్చుకుంటూ వెళ్లి అక్రమ అరెస్టులు చేసారనీ, వందలాదిమంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఇప్పటికీ ప్రభుత్వ తప్పుడు అభియోగాల తో మోపిన కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారున్నారు. గత 5 సంవత్సరాలలో నాసిరకం భోజనం తిని మండలాల్లో అనేక చోట్ల ఫుడ్ పాయిజన్ లు సంభవించాయనీ, విద్యార్థులు కడుపునొప్పి, నీళ్ల విరేచనాలు, తలనొప్పి, జ్వరం,రక్తహీనత డయేరియా వంటి రోగాలతో బాధపడ్డారు న్నారు. విద్యార్థులు ఐక్యంగా ప్రభుత్వంపై ఉద్యమించడం ద్వారానే మెస్ ఛార్జీల పెంపు సాధ్యమైందన్నారు.

**వేల కిలోమీటర్ల సైకిల్ యాత్రలతో అనేక సమస్యల అధ్యయనం.**

జిల్లాలో వేల కిలోమీటర్లు సైకిల్ యాత్రలు నిర్వహించి వసతి గృహాల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, ఆయా సమస్యలతో కూడిన బుక్లెట్ ను వేసి జిల్లా అధికారులకు, మంత్రులకు అందజేశామనీ, ఎడతెరిపి లేకుండా వర్షాలు, తీవ్రమైన ఎండలూ, ఎముకలు కొరికే చలి సైకిళ్ళు తొక్కే కార్యకర్తల పట్టుదల ముందు నిలువలేక పోయాయన్నారు. ఫలానా తరగతి గదిలో ఫ్యాన్ లేదనీ, ఫలానా వసతి బాత్రూం సరిగా లేదనీ, ఖచ్చితమైన లెక్కలతో కూడిన బుక్లెట్ లోని సమస్యలను చూసి అధికారులు, మంత్రులు నివ్వెపోయేవారన్నారు. బుక్లెట్ లో ఫలానా సమస్య ఫలానా వసతిగృహం లో ఉందని ఒక స్పష్టమైన అవగాహనతో సమస్యలు పొందుపర్చేదన్నారు. కొందరు అధికారులు మా బుక్లెట్ లను హ్యాండ్ బుక్ గా ఉపయోగించుకొని సమస్యలు పరిష్కారం చేసారన్నారు. ముమ్మాటికీ ఇది విద్యార్థుల సాధించిన విజయం అన్నారు.

**పెంచిన చార్జీలు తక్షణం అమలు చేయాలి....**

పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.

పెంచిన మెస్ , కాస్మోటిక్స్ చార్జీలు రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు. లేదంటే రాష్ట్ర మంత్రుల ఇండ్ల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం ప్రారంభం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మ గుడి) నందు కార్తీకమాసము ప్రారంభమును పురస్కరించుకొని శనివారం దేవస్థానం లో గల శివలింగమునకు ఉదయం "మహన్యాస పూర్వక రుద్రాభిషేకం" దేవస్థాన వేదపండితులు, అర్చకులచే నిర్వహించ బడినది. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి అభిషేకం, హరతి, మంత్రపుష్పం తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించ బడినవి. కార్తీకమాసం నెలరోజుల పాటు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం మరియు సాయంత్రం ఆకాశదీపోత్సవం, దీపారాధన నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో మెస్ చార్జీల పెంపు పట్లహర్షం..

- యూత్ నాయకులు దంతనపల్లి కృష్ణార్జున్ రావు..



**తల్లాడ, నవంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** గురుకుల హాస్టల్ లో 40శాతం మెస్ చార్జీలు పెంచడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, ఎస్ఓఈ ఖమ్మం గురుకుల ప్రిన్సిపల్ ఎం. బాలస్వామికి కృష్ణార్జున్ రావు యువజన కల్చరల్ అసోసియేషన్ పినపాక అధ్యక్షులు దంతనపల్లి కృష్ణార్జున్ రావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఈ సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అన్ని గురుకులాల విద్యార్థులు మెస్ ఛార్జీల కోసం అనేక అవస్థలు పడుతున్నారని, వాటిని గుర్తించి మెస్ చార్జీలు పెంచినందుకు మరోసారి ప్రభుత్వ అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## దశదినకర్మలకు ఆర్థిక సాయం అంకతి సిద్దయ్య



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, నవంబర్ 2,** భద్రాద్రి కొత్తగూడెం,పినపాక: పినపాక గ్రామానికి చెందిన డా సోంపల్లి సాహెబ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం దశదినకర్మలకు సింజెంట కంపెనీ సబ్ ఆర్గనైజర్ హాజరై వారి కుమారులు సొంపెల్లి విశ్వరూపం, వారి కుటుంబాన్ని పరామర్శించారు.ప్రముఖ సింజంట కంపెనీ ఆర్గనైజర్ దాట్ల శ్రీనివాసరాజు సబ్ ఆర్గనైజర్ అంకతిసిద్దయ్య చె కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి తిరుపతి, డొంకెన సాంబశివరావు, అంకతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీ హెచ్ పీ ల సామర్థ్యం 100 మిలియన్ టన్నుల కు పెంచాలి.

- ఏడాదిలోగా మరో మూడు సి హెచ్ పీ ల ప్రారంభం: సింగరేణి సి ఎం డి .ఎన్. బలరామ్.
- కంపెనీ మెషనరీ తో 2 లక్షలకు క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించాలి.
- కంపెనీ వ్యాప్త సి హెచ్ పీ ల, భారీ యంత్రాల సమీక్షల లో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ పిలుపు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,**బొగ్గు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు (సి హెచ్ పి) మరింత సమర్థంగా పని చేయాలని, ప్రస్తుత 80 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సామర్థ్యాన్ని 100 మిలియన్ టన్నుల కు చేరే దిశగా కృషి జరపాలని సింగరేణి సీఎం డి ఎన్ .బలరాం ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన సీ హెచ్ పీ లు మరియు భారీ యంత్రాల పనితీరు పై లోతుగా సమీక్ష జరిపారు.

సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోనుంది కనుక సీ హెచ్ పీ ల సామర్థ్యాన్ని కూడా క్రమంగా పెంచాల్సి ఉందన్నారు, ప్రస్తుతం సింగరేణి వ్యాప్తంగా 11 భారీ సీ హెచ్ పీ లు ఉన్నాయని, వీటికి అదనంగా మరో 2 సీ హెచ్ పీ లు, ఒక సైడింగ్ ఏడాదిలోగా అందుబాటు లోకి రానున్నాయన్నారు. 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో రామగుండం -2 ఏరియాలో జీడీ కే-6 సీ హెచ్ పీ ని, ఈ ఏడాది ప్రారంభం కానున్న కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గని కి అనుబంధంగా 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సీ హెచ్ పీ ని, మందమర్రి ఏరియాలో 2 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కేకే-1 రైల్వే వార్ఫ్ లోడింగ్ సైడింగ్ ని నిర్మించ నున్నామని, కనుక ఈ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయించాల ని అధికారుల్ని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా చాలా కీలకం కనుక బొగ్గు లోడింగ్ కోసం వచ్చిన రేకులను వెంటవెంటనే నింపి పంపించాలని, జాప్యం వలన పెనాల్టీలు పడే అవకాశం ఉందన్నారు.కనుక మరింత చురుకుగా లోడింగ్ జరపాలన్నారు.

సింగరేణి వ్యాప్తంగా ఉన్న కంపెనీ భారీ యంత్రాలతో ప్రస్తుతం రోజుకు 1.6 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ మాత్రమే తొలగిస్తున్నామని, యంత్రాలను పూర్తి పనిగంటలు వినియోగించి రోజుకు కనీసం 2.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం భారీ యంత్రాల వినియోగం 13 నుండి 14 గంటలు మాత్రమే ఉందని, దీనిని ఖచ్చితంగా 20 గంటలకు పెంచాలని అప్పుడే లక్ష్యాలు సాధించ గలమన్నారు. సాయంత్రం పూట ఆయన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పనితీరు పైన మరియు సోలార్ విద్యుత్ ప్లాంట్ల పనితీరు ,కొత్త ప్లాంట్ల ఏర్పాటుపై సమీక్షించారు. పై సమావేశంలో ఆయన తో పాటు డైరెక్టర్ (ఇ అండ్ ఎం మరియు ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (పి పి అండ్ పర్సనల్) జి వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ ( కోఆర్డినేషన్) ఎస్ .డి.ఎం .సుభాని, జనరల్ మేనేజర్ (సిపిపి) మనోహర్, జీఎం (మార్కెటింగ్ ) రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ ఎం సుబ్బారావు , జీఎం మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ మల్లెల సుబ్బారావు, జి ఎం (ఓసిపీ లు) డి వి ఎస్ సూర్యనారాయణ రాజు, జి ఎం, ( సి హెచ్ పి లు) ఎం. తిరుమల రావు పాల్గొన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ నుంచి విభాగాల జనరల్ మేనేజర్లు, అన్ని ఏరియాల నుండి జనరల్ మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు.

## నూతనకల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**తల్లాడ, నవంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
శనివారం తల్లాడ మండలం - నూతన్ కల్ గ్రామం లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ( ఐకెపి) ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా %మీూా% మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతులకు అన్ని విధాలా అవగాహనా కల్పించాలని అధికారులకు తెలియజేసారు... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలతో పాటు సన్న రకం వరి ధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందిస్తుంది అని తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుని రాజుగా చూడడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, తల్లాడ మండలం ఏవో, ఏఈఓ, సంబంధిత అధికారులు,రైతు సోదరులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు..



**తల్లాడ, నవంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కోసూరి రామారావు, నాగరాణి దంపతుల కుమార్తె భార్గవి ఓనీల అలంకరణ, కుమారుడు పార్థు పంచ కట్టు వేడుక శనివారం గ్రామంలోని మహాలక్ష్మమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకూబ్ పాషా, చింతల నరేష్, షేక్ మైమూద్ పాషా, గోవింద్ సురేష్, బీసీ సెల్ నాయకులు కోసూరు వెంకటేశ్వర్లు లోకల్ కెవి, సూదా నరసింహారావు, రాగం రమణ, గోవిందు నరసింహారావు, ఎండి బాబు, గ్రామస్తులు ఉన్నారు.


## రంగారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల జిల్లా కార్యవర్గ ముఖ్య సమావేశం మండలాల పి ఎస్ టి లతో

- షాబాద్ మండల కేంద్రంలోనీ గౌడ సంఘంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గౌరవ అధ్యక్షులు జీకే రూఫుస్ సార్



**సీకే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 2 :**రంగారెడ్డి జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా గౌరవ అధ్యక్షులు జీకే రూఫుస్ సార్ మాట్లాడుతూ..ఫోటోగ్రాఫర్లు నేర్చుకోవాల్సిన సాంకేతిక పరిజ్ఞానం తో పాటు క్రమశిక్షణ కలిగి ఉండలనీ సభ్యులకు వివరించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్ మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్లు ఆపదలో ఉన్నప్పుడు ఒకరికి ఒకరుగా సహాయం అందించే స్థాయికి మన సంఘం ఎదగాలంటే ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యత్వం పొందాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. నన్ను రాష్ట్ర సంఘానికి పంపుతున్నారు కానీ ఎల్లవేళలా జిల్లా సంఘానికి అందుబాటులో ఉంటానని నా సహాసాకరం ఎప్పటికీ ఉంటాయని అన్నారు. జిల్లా కోశాధికారి మల్లేష్ మాట్లాడుతూ..సంఘ%శీ% లో సభ్యులు ఒకరితో ఒకరు గౌరవ భావం కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గం మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండల అధ్యక్షులు మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి స్వామి వారి ఆలయానికి విరాళాలు అందజేత



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) నవంబర్ 2:**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య విమాన గోపురానికి బంగారు తాపురం నిమిత్తం పలువురు విరాళాలు అందజేశారు. అందులో శనివారం మారేడు పల్లి వాస్తవ్యులు వెలుగ పల్లి వామనరావు-సునీత దంపతులు రూ.100.001 చెక్కును. అలాగే ఉప్పలకి చెందిన మేడిశెట్టి మాణిక్ ప్రభు- స్రవంతి దంపతులు రూ.1.00.000 చెక్కు ను ఆలయ ఈవో భాస్కర రావు కు అందజేశారు.

# తల తాకట్టు పెట్టయినా సరే ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేస్తాం



- మీడియాతో మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిట్ చాట్
- ఆర్థికంగా ఎంత ఇబ్బంది ఉన్నా కూడా తల తాకట్టు పెట్టయినా సరే ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేస్తాం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మా ప్రభుత్వానికి చాలా ప్రతిష్ఠాత్మకము

దేశంలో తెలంగాణ మాత్రమే ఇంతటి భారీ గృహ నిర్మాణం చేపట్టి, 5 లక్షల సాయం అందిస్తోంది
గత ప్రభుత్వంలో నిలిచిపోయిన సుమారు 600 -800 ఇండ్ల నిర్మాణానికి కూడా సహకరిస్తాం
తొలి విడత గా సుమారు 28 వేల కోట్ల రూపాయిల వరకు కోట్లు ఖర్చు కావచ్చు
సుమారు 7,740 కోట్ల రూపాయిలను

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**రాష్ట్రంలో ఈనెల 5, 6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక 15 రోజుల్లో గ్రామ కమిటీల ద్వారా ఎంపిక పూర్తి చేసి ఆ వెంటనే జాబితాల ఖరారు.ఇది నిరంతర ప్రక్రియ
గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ఎంపికే ఫైనల్ ఇండ్లు మహిళల పేరిటే మంజూరు. లబ్దిదారులే సొంతంగా ఇండ్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నాం
ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదు. నిరుపేదలకు తొలి ప్రాధాన్యత పేదరికమే ప్రామాణికంగా లబ్దిదారుల ఎంపిక
లబ్దిదారుల ఎంపికలో ప్రత్యేక యాప్ దే కీలకపాత్ర, అందుకే ఇంత సమయం పట్టింది ఆధార్‌తో సహా అన్నివివరాలు యాప్ లో పొందుపరుస్తారు 4 రాష్ట్రాలలోని ఇండ్ల నిర్మాణానికి సంబంధించి వివరాలు సేకరించి ముందుకు వెళ్తున్నాం ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి డిజైన్లు ఉండవు, లబ్దిదారుల ఇష్టం మేరకు ఇల్లు నిర్మించుకోవచ్చు కనీసం 400 చదరపు గజాలు తగ్గకుండా లబ్దిదారుడు ఇల్లు నిర్మించుకోవాలి
నాలుగు దశల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం. నిర్మాణ దశల వారీగా లబ్దిదారులకు చెల్లింపులు. పునాదికి లక్ష, గోడలకు లక్షా 25వేలు, శ్లాబ్‌కు లక్షన్నర, పూర్తయితే లక్ష రూపాయిల చొప్పున చెల్లింపు బ్యాంకు అకౌంట్ ద్వారానే చెల్లింపులు,కేంద్రం ఇచ్చే నిధులను తీసుకొని మిగిలిన మొత్తాన్ని రాష్ట్రం భరిస్తుంది
నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మిస్తాం ప్రతి నియోజకవర్గంలో కనీసం 3500 ఇండ్లు నిర్మించేలా చూస్తాం
ఇండ్లలో తప్పనిసరిగా వంటగది, బాత్రూం నిర్మించుకోవాలి ప్రతి మండలంలో కనీసం ఒకరు లేదా ఇద్దరు ఎఈ లు ఉండేలా చర్యలు
16 శాఖలకు చెందిన వారిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తాం
ఒకే గొడుగు నీడన ఇంజనీర్ల పర్యవేక్షణలో ఇండ్ల నిర్మాణం జరిగేలా చర్యలు
ప్రభుత్వం తరపున 5 లక్షల సాయం ఇస్తాం, లబ్దిదారులు ఆర్థిక పరిస్తితి బట్టి ఇంకా కట్టుకోవచ్చు
ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్‌లో కేటాయించాం
అవసరమైన నిధుల కోసం కేంద్రాన్ని కోరుతాం, నిధులను వివిధ మార్గాలద్వారా సమీకరిస్తాం
పునాది పూర్తయిన వెంటనే తొలివిడత నిధుల విడుదల, నిర్మాణాలు జరిగేలోగా మళ్లీ బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరుగుతుంది
స్మార్ట్ కార్డుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక,
అర్హులైన వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తే మంచిదే. గ్రామ కమిటీలదే తుది ఎంపిక
నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్యకు త్వరలో పరిష్కారం , అధికారులకు ఆదేశాలు
ఇండ్ల స్థలాలు లేనివారికి 2 వదశలో స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తాం
కేంద్రప్రభుత్వ నిబంధనల ప్రకారం 75 నుంచి 80 గజాల స్థలాన్ని సమకూర్చి ఇస్తాం
ఎక్కడైనా కొత్తగా ఇందిరమ్మ కాలనీలు ఏర్పడితే కరెంట్, రోడ్లు , డ్రైనేజ్ తదితర మౌలిక వసతులను ప్రభుత్వమే సమకూరుస్తుంది
గత ప్రభుత్వం మూసివేసిన హౌసింగ్ శాఖను పునరుద్ధరించాము.
ఎన్నికల వరకే రాజకీయాలు, ఎలాంటి భేషజాలకు పోవడంలేదు
కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటాం, ఏమీ ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తాం, మాకు ఇగోలు లేవు
గత ప్రభుత్వం ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రాన్ని ఇండ్లు అడగలేదు
డబుల్ బెడ్ రూం ఇండ్లలో నీళ్లు, కరెంట్ , డ్రైనేజ్ వంటి వసతుల్లేవు. మేము అవన్నీ కల్పించి లబ్దిదారులకు అప్పగిస్తున్నాం
2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతంలో 19.36 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరిగింది.

### మరో నాలుగేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి

రాష్ట్రంలో సిఎం మార్పు అనేది ఉండదు, మరో నాలుగు సంవత్సరాల ఒక నెల రేవంత్‌రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. కాంగ్రెస్ పార్టీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుంది.
ప్రతిపక్షం కాబట్టి ఏదో ఒకటి మాట్లాడాలని మాట్లాడుతోంది

## విద్యుత్ కాంతులతో ఘనంగా ఆత్మల పండుగ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య నవంబర్ 02**
మఠంపల్లి మండల కేంద్రంలోని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్స్ లో ఆత్మల పండగ ఫాదర్ మార్టిన్ పసల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చనిపోయిన పెద్దలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే పండుగని కుటుంబీకులు రెండు రోజులు ముందుగానే సమాధులను శుభ్రం చేసి ఆత్మీయుల అనుబంధ యాదిని గుర్తు చేసుకోవటం చక్కగా సమాధులకు రంగులు వేసి పూలతో అలంకరించారు. సాయంత్రం 4:30 గంటలకు దివ్యబలి పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా సమాధుల వద్ద క్యాండిల్ లను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తమ పూర్వీకులు లేనిదే తాము లేమని తమకు జన్మను ప్రసాదించిన పెద్దల యాదిలో కొన్ని గంటలైనా గడపడమే తమకు నిజమైన పండుగ అని అన్నారు. అనంతరం అక్కడే టపాసులు కాల్చి ఆత్మల పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# భాధ్యతాయుత పాలన కాంగ్రెస్ దే..

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
- గ్రామ పంచాయతీల సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
- అత్యధికంగా తాగునీరు, విద్యుత్ సమస్యలపై వెల్లడించిన ప్రజలు
- అబద్దాలు విని ఆగం కావద్దని ఎమ్మెల్యే హితవు.
- పినపాక మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.



**సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 2 :** మండల పరిధిలోని ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా పాలన – సమీక్షా సమావేశ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. శనివారం పోట్లపల్లి, మల్లారం గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీల సమీక్షా సమావేశం కార్యక్రమానికి హాజరైనారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేసి, రోడ్లు, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నది కాంగ్రెస్ ప్రభుత్వమని,
మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, రైతు రుణ మాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ జాబ్ క్యాలెండరు, స్కిల్ యూనివర్సిటీ, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలో జీతాల చెల్లింపు, సకాలంలో పెన్షన్స్ చెల్లింపులు, వంటి పథకాలను అమలు చేస్తూ తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకుందని, ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పెన్షన్స్ పెంపు,మహిళలకు 2500,భృతి, అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల భర్తీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తప్పక అమలు చేస్తుందన్నారు.10 ఏళ్ళు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం అవినీతి, అబద్దాల పునాదులపై ఫాం హౌస్ పాలన సాగించిన బీ ఆర్ ఎస్ కు ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నరు. హామీలు గుప్పించి, నిరుద్యోగులను వంచించిన విషయాన్ని సోయిలో ఉండి విమర్శిస్తే బావుంటుందన్నారు. గడిచిన 10 ఏళ్ల కాలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇవ్వాళ ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకొని మాట్లాడాలని బీ ఆర్ ఎస్ నాయకులకు పాయం చురకలు అంటించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన ,నీళ్లు నిధులు నియామకాలు, విద్యలో వెనుక బాటు వంటి అసమానతలు దూరం కావాలని ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇస్తే తెలంగాణ ఆకాంక్షలు ఒక్క కుటుంబానికే పరిమితం అయ్యాయి. బీ ఆర్ ఎస్ ప్రభుత్వ పాలన లో ఏ ఒక్క నిరుద్యోగి జీవితాన్ని బాగు చేశారా ? ఒక్క కల్వకుంట్ల కుటుంబానికి తప్ప అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేరుతో గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రజా ధనాన్ని నీళ్ల పాలు చేసి ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసినా ఘన చరిత్ర గత ప్రభుత్వానిది.10 ఏళ్ళ కాలంలో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికెషన్స్ ఇచ్చినట్టే ఇచ్చి మరల కోర్టులో కేసులు వేయించి ఒక్కటంటే ఒక్కటి నోటిఫికేషన్ భర్తీ చేయకుండా నిరుద్యోగుల పొట్టకొట్టింది గత ప్రభుత్వం దళితులకు 3ఎకరాల భూ పంపిణి అని ఎన్నికల హామీ ఇచ్చి గెలిచి 10 ఏళ్ళు ఐన దళితులకు భూ పంపిణి చేయలేదు గత ప్రభుత్వం దళిత బంధు అని చెప్పి దళితుల్ని దగా చేసింది గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం. ఏడు లక్షల కోట్లు రూపాయలు గత 10 ఏళ్ళ కాలంలో అప్పులు చేసి,రాష్ట్రన్ని అప్పుల ఊబిలో చిక్కుకున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల కాలంలో రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. దివాళా తీసిన రాష్ట్రాన్ని అభివృధి లో పరుగులు పెట్టిస్తుంది. నెలకు దాదాపు 7వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ చెల్లించాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న మంత్రివర్గం తీసుకున్న చర్యలు ముందస్తు ప్రణాళికలు,సమీక్షలు,ఫలితంగా రాష్ట్రం సుదీర్ఘ కాలంలో సబ్బండ వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి పేదవాడికి ఆర్థిక వెసులుబాటును కల్పించేవే. తెలంగాణ రాష్ట్రములో మహిళలకు బస్సు ప్రయాణం భారం కాకుండా మహిళల మోముల్లో చిరునవ్వు, వెనుకబడిన పేద వర్గాలకు కరెంటు బిల్లు భారం కాకూడదని 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇచ్చి పేదల గుడిసెల్లో వెలుగయ్యింది కాంగ్రెస్ సర్కారు.
పేదవారికి అనారోగ్యం చేస్తే బ్రతుకు జీవుడా అనుకోవడం తప్ప వైద్యం చేయించుకోలేక ఉన్న పేదవారికి నేనున్నా అంటూ 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పెంపుతో కాంగ్రెస్ ప్రభుత్వం వారికీ ప్రాణదాతగా, పేదల పాలిట సంజీవినిగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ కేంద్ర ప్రభుత్వం నిరుపేద మహిళలపై గ్యాస్ బండ భారం మోపిన వంట గ్యాస్ భారం కాకూడదని 500 రూపాయలకి గ్యాస్ అందించింది కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ ఏకకాలంలో 2 లక్షలు మాఫీ చేసి ప్రతిపక్షాల నోళ్లు మూయించింది కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం బీ ఆర్ యస్ పార్టీ చేసిన తప్పిదాలు ప్రాజెక్టుల్లో అవినీతి వెలికి తీసి ప్రజా ధనం, పేదల సంక్షేమం కోసం వినియోగిస్తామన్నారు. ఓ వైపు ఆర్థిక భారం ఉన్న కూడా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై చవకబారు ఆరోపణలు మానుకోవాలన్నారు. గత ప్రభుత్వం మాదిరి అవినీతి చేసి ప్రజల సొమ్ము పోగేసుకున్నోళ్లు సుద్దులు చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొంత ఆలస్యమైనా ఖచ్చితంగా అర్హులైన పేదవారికి పథకాలు అందేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ప్రత్యేకాధికారి (ఏ.డీ) బీ. తాతారావు, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొర్సా ఆనంద్, తోలెం కళ్యాణి, కొండేరు సంపత్, పరిమి వెంకటేశ్వరరావు, కస్తూరి లింగయ్య, కొడాలి కృష్ణ, దాట్ల రాజేష్, ఆరె నవీన్, వీ రవీందర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, కొమరం రాములు, మల్లయ్య, పడిగ బద్రి, కార్యకర్తలు , వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తారీఖున సెలవు ప్రకటించాలి

- బంజారా ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను గుర్తించి 8వ షెడ్యూల్లో చేర్చాలి
- సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 02,** శనివారం కొత్తగూడెం లో జరిగిన మీడియా సమావేశం లో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ మాట్లాడుతూ, దేశంలో 18 కోట్ల మంది బంజారా ప్రజలు, మాట్లాడే గోర్ బోలి భాషను గుర్తించి 8వ షెడ్యూల్లో చేర్చాలని,సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశం మొత్తం ఒకేసారి జరుపుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తారీఖున సెలవు దినంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాని కోరారు, అదేవిదంగా తెలంగాణ లో దాదాపుగా 80 లక్షల మంది లంబాడి బిడ్డలు ఉన్నారని, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం లంబాడిలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం విడ్డురం అని రాష్ట్ర ప్రభుత్వం మీద మండి పడ్డారు, గిరిజన, ఆదివాసీ బిడ్డలకు ఎస్ సి , ఎస్ టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించి గిరిజనుల అభివృద్ధి కోసం ఆ నిధులను ఉపయోగించాలని ప్రభుత్వాని కోరారు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వాలని, గిరిజనులకు సమూచిత స్థానం కల్పంచాలని కోరారు

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను భవన నిర్మాణ కార్మికులు వినియోగించుకోవాలి

సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్,




**సికే న్యూస్, పినపాక నియోజకవర్గ నవంబర్ 2,** అశ్వాపురం, పోరాడి సాధించుకున్న కార్మిక సంక్షేమ పథకాలను భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని, సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, కార్మికులను కోరారు శనివారం అశ్వాపురం మండలం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి వస్తున్న సంక్షేమ పథకాలన్నీ నిజమైన కార్మికులకు అందేవిధంగా కృషి చేయాలని,ఇంకా అశ్వాపురం మండలంలో లేబర్ ఇన్సూరెన్స్ చేయించులేకుండా ఉన్న కార్మికులందరూ లేబర్ ఇన్సూరెన్స్ చేయించుకొని సంక్షేమ బోర్డు నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను అందుకోవాలని కోరారు. యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు, మేలపుర సురేందర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, రాయపూడి రాజేష్, భవన నిర్మాణ కార్మికుల సంఘం సహాయ కార్యదర్శులు, ఈనపల్లి పవన్ సాయి, ముద్దుశెట్టి నరసింహారావు,
అక్కినపల్లి నాగేంద్రబాబు, సప్క పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాంటీన్ లలో బోజన సౌకర్యం కల్పించాలి.

- యస్ ఓ టూ జి యం శ్యామ్ సుందర్ కు వినతి పత్రం అందచేత.



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గ నవంబర్ 2,** ఓ. సి 4, మణుగూరు ఓపెన్ కాస్ట్ క్యాంటీన్ లలో బోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ ఏరియా యస్ ఓ టూ జి యం శ్యామ్ సుందర్ కు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వినతి పత్రాన్ని అందించారు. ఏరియా నందు ఓ. సి 2 క్యాంటీన్ నందు యాజమాన్యం బోజన సౌకర్యం ఏర్పాటు చేసిన తర్వాత నిర్దేశించిన లక్ష్యాల్లో అద్భుతమైన ఫలితాలు రావడమే కాకుండా కార్మిక ఆరోగ్యానికి మేలైన ప్రయోజనాలు చేకూరడం జరుగుతుందని అదే తరహాలో ఓ. సి 4, మణుగూరు ఓ. సి క్యాంటీన్ లలో కూడాబోజన సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల ఆయా గనుల వార్షిక లక్ష్యాల సాధనకు దోహద పడడంతో పాటు కార్మిక అరోగ్య ప్రమాణాలు మరింత మెరుగు పడతాయని తెలిపారు. వృత్తి విద్యా శిక్షణ కేంద్రం నందు ఫ్లీడర్ క్యాంటిబ్ సౌకర్యం ఏర్పాటు చేసే అంశంలో కూడా యాజమాన్యం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, ముకేశ్, శ్రీనివాస్, మస్తాన్, సర్వే నరేష్, బత్తుల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ. స్వామివారి నిత్య రాబడి రూ.66.21 లక్షలు.





**సికే న్యూస్ నవంబర్ 2 యాదగిరిగుట్ట (మధు )** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుస సెలవులు కావడంతో సోమవారం భక్తులు పోటెత్తారు. హైదరాబాద్ సహా నలుమూలల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగింది. ఆలయ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. స్వామివారి ధర్మ దర్శనానికి మూడు గంటల టైం పట్టింది. స్పెషల్ దర్శనానికి రెండు గంటలు సమయం పట్టింది. భక్తుల రద్దీ తో కొండపైన శివాలయం, కొండ కింద కళ్యాణకట్ట, సత్యనారాయణ స్వామి వ్రత మండపాలు, లక్ష్మీ పుష్కరిణి, ఏరియా అంతట భక్తులతో నిండిపోయాయి. భక్తులు నిత్య పూజలలో పాల్గొని స్వామివారి సుదర్శన హొమం, నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనంలో పాల్గొని భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి నిత్య రాబడిలో భాగంగా,66,21,151,ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సందీప్ చార్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- స్థానిక శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన కార్పొరేటర్ మునగల సతీష్

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ లోని శ్రీ ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని స్థానిక శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి వర్యులు శ్రీ చామకురా మల్లా రెడ్డి గారిని సగౌరవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమనికి విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కరుణా కటాక్షాలు పొందాలని కోరుకుంటూ వారికి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు స్థానిక కార్పొరేటర్ మునగల సతీష్ కుమార్, ఆర్యావైశ్య



సంగం అద్యేక్షుడు రవీందర్ గుప్త, ప్రధాన గౌరవ అధ్యక్షలు గౌరీశెట్టి బాద్రెష్ గుప్త, సహ కోశాధికారి చంద్ర శేఖర్ గుప్త , మరియు కమిటీ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## బాలాజీ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అందుల మరియు వృద్ధులు పై సేవాభావాన్ని పెంపొందించడం కొరకై అవగాహన సదస్సు



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ పాఠశాల నందు వృద్ధులు మరియు అందుల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల మరియు తల్లితండ్రులతో ఎలా కలిసిమెలిసి ఎలా ఉండాలో అంశం పై వృద్ధాశ్రమం సంస్థ అధ్యక్షులు వెంకటేష్ ఆర్గనైజర్ ప్రశాంత్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఎలా కష్టపడి చదవాలి చదువుతోపాటు గురువులను తల్లిదండ్రులను ఇలా ప్రేమించాలో పాటల రూపంలో వివరించడం జరిగింది ఈ సందర్భంగా బాలాజీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ మంజరి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు కరుణ సేవాభావాలు పెంపొందించడం కొరకే బయటి ప్రపంచంపై అవగాహన సదును ఏర్పాటు చేస్తున్నామని వృద్ధాశ్రమం కి తీసుకెళ్లి విద్యార్థులకు వృద్ధుల జీవనశైలి అందుల జీవనశైలిని చూపించడం వారిపై ప్రేమ ఆప్యాయతలను పెంపొందించడం జరుగుతుందని మరియు మా స్కూల్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రెటరీ టి డి స్వప్న, ఉపాధ్యాయురాలు నాగ మంజరి, ప్రెసిడెంట్ టి డి శ్రీనివాసన్ కరస్పాండెంట్ టిడి సందీప్ స్కూల్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గెలుపొందిన జట్లకు బహు మతులు అందజేసిన ఆలేరు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు )నవంబర్ 2 :** ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఎస్జి ఎం ఉమాడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్స వాల్లో గెలుపొందిన జట్లకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బహుమతులు అందజే శారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యా ర్థు లను అభినందిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు. అధికారులు పాల్గొన్నారు.



# నిబద్ధత... నిజాయితీ కలిగిన కార్యకర్తను కోల్పోయాం

- సుజాత మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** నిబద్ధత... నిజాయితీ కలిగిన చురుకైన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సుజాత మృతి తమ పార్టీకి తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన చింతల సుజాత శనివారం ఉదయం అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆమె మృతి తనను కలచి వేసిందని పేర్కొన్నారు. సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు.

**- మృతదేహాన్ని నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి....**

సుజాత మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 2:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, చెట్ల వెంకటేష్, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ు

# రెండు బస్సులు ఢీ..30 మందికి గాయాలు....



**కోదాడ సి కే న్యూస్** :ఆగివున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సును ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ వద్ద 65వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న సమయంలో ట్రావెల్స్ బస్సును చోదకుడు రహదారి పక్కన నిలిపివేశాడు. వెనుకనుంచి వస్తున్న ఆర్టీసి బస్సు వేగంగా ఢీకొనడంతో 28 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ట్రావెల్స్ వెనుక సీట్లలో, ఆర్టీసీ బస్సు ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ మాటంటే శిలాశాసనమే

- సమగ్ర ఇంటింటి, కుటుంబ సర్వే, కులగణన సన్నాహాక సమావేశం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకులు శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గార్లు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల గాంధీ భవన్ లో ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కులగణన ,ప్రజల జీవన స్థితిగతులను సమగ్రంగా సర్వే చేపించి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ పరంగా మరింత ఉన్నత స్థానాలకు చేరడానికి ,వారికి దక్కాల్సిన వాటా దక్కేందుకు ప్రభుత్వం, పార్టీ తరపున ఎటువంటి చర్యలు చేపట్టాలో తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సమావేశానికి అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశాలను ఆయా జిల్లాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కుల సంఘాలు ,మేధావులతో సమాలోచనలు జరిపి రాష్ట్ర ప్రభుత్వానికి ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించింది. ఈ ఆదేశాల ప్రకారం ఈరోజు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి అధ్యక్షతన శాసనమండలి లో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గార్లు ముఖ్య అతిథులుగా కొంపల్లిలోని కె వి ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇంఛార్జ్ లు, మాజీ ఎమ్మెల్యేలు, బ్లాక్, గ్రామ, మండల, వార్డు,డివిజన్ ,మున్సిపల్, కార్పొరేషన్ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకు పాల్గొన్నారు

# మ ధ్యాహ్నం వరకే స్కూళ్లు.. మీరేమంటారు.



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు) నవంబర్ 2** :తెలంగాణలో కులగణన ప్రారంభం.సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లు ఒక్కపూటనే.

ఈ నెల 6 నుంచి తెలంగాణలో కులగణన ప్రారంభంకానుంది. సమగ్ర కులగణనకు 36 వేల 559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లను, 3 వేల 414 ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లు మరో 8 వేల మంది ఇతర సిబ్బందిని నియమించింది ప్రభుత్వం.సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లు ఒక్కపూటనే నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ఉపాధ్యాయులు స్కూళ్లలో పనిచేయాలి. తర్వాత కులగణనకు ఇంటింటికి వెళ్లాలి.

ప్రతి 150 ఇళ్లకు ఒక పర్యవేక్షణ అధికారితో పాటు కులగణన అధికారులను నియమించింది. 50 ప్రశ్నల ద్వారా డేటా సేకరించనున్నారు అధికారులు. ఇందుకోసం ప్రత్యేకంగా సర్వే కిట్లను అందజేశారు. కులగణనపై ఈనెల 13 వరకు ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. ఈ కులగణన సకలజనుల సర్వేలాగా ఉండదన్నారాయన. సర్వే రిపోర్ట్ను దాచిపెట్టుకోకుండా ప్రజల ముందు పెడతామన్నారు. కరీంనగర్లో ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది.బీసీ కమిషన్కు చట్టబద్ధత లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. అయినా ప్రజాభిప్రాయ సేకరణ ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ సర్కార్కు లేదు కాబట్టే నామ్కేవాస్తే ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారని విమర్శించారు బీఆర్ఎస్ నేతలు. మరోవైపు కుల సంఘాలు కూడా కులగణన, బీసీ కమిషన్పై పెదవి విరుస్తున్నాయి. లెక్కలు పక్కాగా రాకపోతే ఊరుకునేది లేదంటున్నాయి. మరోవైపు విపక్షాలు, కులసంఘాల ఆరోపణలను విమర్శలను పట్టించుకోకుండా కులగణనకు అన్నిఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. 50 ప్రశ్నల ద్వారా డేటా సేకరించాలని నిర్ణయించింది. ఈనెల 30లోగా సర్వే పూర్తిచేయాలని డెడ్ లైన్ విధించింది.

# జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాలతో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని





## నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు

**బాపట్ల సి కే న్యూస్ :**:పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన "పల్లెనిద్ర" కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. గ్రామాలలో స్థానికంగా వున్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు వివరించి వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు.అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరుకూరు గ్రామంలో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించినారు. గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమైనారు. స్థానికంగా ఉన్న సమస్యల గురించి, వివాదాలు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖను ప్రజలకు చేరువ చేసేందుకు జిల్లా ఎస్పీ తుషార్ దూడి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాలలోని ప్రజల యొక్క సమస్యలను తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా మీ మధ్యకు రావడం జరిగిందన్నారు. స్థానికంగా, వ్యక్తిగతంగా మీకు ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహజంగా గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారిని సులువుగా గుర్తించవచ్చునన్నారు. అటువంటి వారి ప్రవర్తనలో ఏదైనా అనుమానం కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సిసి కెమెరాలు వలన చాలా ఉపయోగాలున్నాయన్నారు. ప్రజలు వారి గృహాలకు, వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దేవాలయాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు మార్టూరు రూరల్ సిఐ శ్రీనివాసరావు, పర్చూరు ఎస్సై మాల్యాద్రి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గున్నారు."పల్లెనిద్ర" కార్యక్రమాన్ని ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కీర్తివారిపాలెం గ్రామంలో ఏఆర్ డిఎస్పి చంద్రమోహన్ నిర్వహించారు. అడ్మిన్ ఆర్ ఐ మౌలుద్దీన్, ఈపురుపాలెం ఎస్సై శివకుమార్ గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

డిజైనర్ డ్రెస్‌లో కరిష్మా తన్నా అబ్బురపరిచే క్లిక్‌లు



# నాగచైతన్య కోసం బాలీవుడ్ బ్యూటీ



టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ, యువ సామ్రాట్ నాగ చైతన్య కాంబినేషన్‌లో మరో చిత్రం రాబోతున్నట్లు క్లారిటీ వచ్చిన విషయం తెలిసిందే. 'మజిలి' సినిమాతో ఈ కాంబో ఎంతటి విజయం సాధించిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక మరో సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. ఇదొక లవ్ స్టోరీ అని సమాచారం. శివ నిర్వాణ లవ్ స్టోరీలను సహజంగా, ఎమోషనల్ గా తీర్చిదిద్దడంలో నిపుణుడు.

ఆయన డైరెక్షన్‌లో వచ్చిన సినిమాలు ఎక్కువగా భావోద్వేగాలు ప్రధానంగా ఉండే లవ్ స్టోరీస్ కావడం విశేషం. ఇప్పుడు చైతూకి కూడా అలాంటి కథను సిద్ధం చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం నాగ చైతన్య 'తండేల్' అనే సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కాబోతుందని టాక్. సంక్రాంతికి రాకపోతే, ఫిబ్రవరిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ సినిమా కోసం చైతూ బాడీ లాంగ్వేజ్, ఫిట్‌నెస్ పరంగా చాలా కష్టపడుతున్నాడట. యాక్షన్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో నాగ చైతన్య రియలిస్టిక్ రోల్‌లో కనిపించనున్నాడు. దాంతో, ఈ ప్రాజెక్ట్ పూర్తి కాగానే చైతూ తన స్టైల్ మార్చుకొని, సాఫ్ట్ లవ్ స్టోరీ వైపు వెళ్లాలనుకుంటున్నాడట. అందుకే, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనుల్లో వేగం పెరిగింది. ఇక ఈ సినిమాలో జాన్వీ కపూర్‌ని కథానాయికగా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అయిన జాన్వీ కపూర్ ఇప్పటికే దేవర సినిమాతో కమర్షియల్ హిట్ అందుకుంది. అలాగే త్వరలో స్టార్ట్ కాబోయే రామ్ చరణ్ 16వ సినిమాలో కూడా హీరోయిన్ గా నటించనుంది. ఇక ఇప్పుడు, అక్కినేని వారసుడితో ఆమె జతకట్టడం ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. జాన్వీ తల్లి శ్రీదేవి గతంలో అక్కినేని నాగేశ్వరరావు, నాగార్జునలతో కలిసి సినిమాలు చేశారు. ఇప్పుడు ఆమె వారసురాలు నాగ చైతన్యతో జతకట్టడం ఒక రకంగా అక్కినేని ఫ్యామిలీకి ప్రత్యేకంగా అనిపించేది. కాంబినేషన్ విషయంలో ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఈ విషయంలో ఇంకా అధికారికంగా ప్రకటన రాలేదు కానీ, కాంబినేషన్ దాదాపుగా ఫైనల్ అయినట్లు సమాచారం. ఇక మరోవైపు నాగచైతన్య మరో ప్రాజెక్టు కు సంబంధించి త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నాడు.



నీలి రంగులో నికితా దత్తా యొక్క ట్రెండీ ఫోటోషూట్



# సామ్ బ్రేక్.. ఎంత ఆదాయం పోతుందో తెలుసా?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి తెలియనివారు ఎవరూ ఉండరేమో. ఆమె దాదాపు దశాబ్దానికి పైగా సినిమాలు చేస్తూ, దక్షిణాది ప్రజలను అలరిస్తూ వస్తున్నారు. ఆమెకు రోజు రోజుకీ క్రేజ్ పెరుగుతుందే కానీ, తగ్గుతున్నది లేదు. ముఖ్యంగా, ది ఫ్యామిలీ మ్యాన్ వెబ్‌సిరీస్‌లో తన నటనతో జాతీయ దృష్టిని ఆకర్షించినప్పటి నుండి సమంత క్రేజ్ రోజు రోజుకీ పెరిగిపోతోంది. అయితే, ఆమె తన అనారోగ్య కారణాల వల్ల సంవత్సరం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. చాలా మంది దర్శక నిర్మాతలు ఆమెతో సినిమాలు చేయాలని ఉత్సాహం చూపిస్తున్నా కూడా ఆమె మాత్రం సినిమాలు చేయడానికి అస్సలు సముఖతగా లేరు. ఆమె తన ఆరోగ్యం పూర్తిగా సెట్ అయ్యే వరకు మళ్లీ ఎలాంటి సినిమా చేయాలని అనుకోవడం లేదు. అయితే, ఈ బ్రేక్ కి ముందు సమంత తన పారితోషకం పెంచేసింది. ఫ్యామిలీ మ్యాన్ 2 తర్వాత ఆమె తన రెమ్యూనరేషన్ ని రూ.10 కోట్లకు పెంచేసింది. ఆమె చివరగా ఖుషీ, సిటాడెల్ ల కోసం రూ.5 కోట్లు తీసుకుంది. అయితే, తాను ప్రస్తుతం సంవత్సరం పాటు బ్రేక్ తీసుకోవడంతో దాదాపు సమంత రూ30కోట్లు నష్టపోవాల్సి రావడం గమనార్హం. చేతిలో ఉన్న సినిమాలను వదులుకోవడంతో పాటు, ఆమె చేతిలో ఉన్న బ్రాండ్స్ కి కూడా దూరంగా ఉండే అవకాశం ఉంది. దీంతో, సమంత కేవలం ఒక్క సంవత్సరం గ్యాప్ తీసుకోవడం వల్ల రూ.30కోట్ల నష్టం వాటిల్లుతోందని తెలిసి ఫ్యాన్స్ షాకౌతున్నారు, అయితే, ఆమె ఆరోగ్యం కంటే, ఈ డబ్బు ఎక్కువ కాదు అని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, సమంత మూవీలకు బ్రేక్ ఇచ్చినా, ఆమె క్రేజ్ మాత్రం బాగా పెరిగింది. ఓర్మాక్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో సమంత ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఆమె అగ్ర తారలను వెనక్కి నెట్టి, మొదటి స్థానంలోకి చేరడం విశేషం. దేశంలోని స్టార్ల టాప్ ర్యాంకింగ్స్ ఇక్కడ ఉన్నాయి. వరుసగా సమంత (1) అలియా భట్ (2), దీపికా పదుకొణె (3), నయనతార (4), కాజల్ అగర్వాల్ (5) ఉన్నారు. టాప్ 10 జాబితాలో త్రిష (6), కత్రినా కైఫ్ (7), కియారా అద్వానీ (8), కీర్తి సురేష్ (9), రష్మిక మందన్న (10) చోటు దక్కించుకోవడం విశేషం.